# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 116 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 29 - ఏప్రిల్ - 2025

## కేసీఆర్.. మేం అనుకుంటే మీ కంటే

# డబుల్ మీటింగ్ పెడతాం'

- కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు.
- తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు.
- వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు.
- కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం.




నల్లగొండ జిల్లా: బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్లగొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అంటున్నాడు. సోనియా గాంధీ కాలు మొక్కాడు కేసీఆర్. కేసీఆర్ నీది నోరా.. మోరీనా?, తెలంగాణను మొత్తం దోచుకుతిన్నారు. దళితుడిని సీఎం చేస్తానని , మూడెకరాలు ఇస్తానని మోసం చేయలేదా ?, కేసీఆర్.. మేం అనుకుంటే నల్లగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం. ధరణితో ఏం మోసాలు చేశారో అన్నీ బయటపడతాయి' అని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

తెలంగాణ.. బీఆర్ఎస్ సొంతం కాదు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి

## ప్రజల సొత్తుని

## అన్నిరంగాల్లో దోచుకున్నారు..




- ★బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ★ప్రజల సొత్తుని కేసీఆర్ కుటుంబం అన్నిరంగాల్లో దోచుకుందని మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.

హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## ఆధార్ లాగ భూ భారతి వచ్చింది..

## 'భూ భారతి చట్టం రైతులకు చుట్టం'..

- భూమికి సంబంధించిన సమస్య వస్తే పడే తిప్పలు రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దని భూ భారతి చట్టం
- ధరణి వచ్చిన తరువాత భూ సమస్యలు వచ్చాయని..
- భూమి రికార్డులు వెరిఫై చేసి ఎలాంటి వివాదాలు లేకుండా హక్కులు కల్పిస్తామని



హైదరాబాద్ : ఒక్క భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి వచ్చిందని, ధరణి వచ్చిన తరువాత భూ సమస్యలు వచ్చాయని.. ఒకరి భూమి మరొకరికి వచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎమ్మార్వో లు పరిష్కారం చేసే పరిస్థితి లేదని.. ఆధార్ లాగ భూధార్ వచ్చిందన్నారు. భూమి రికార్డులు వెరిఫై చేసి ఎలాంటి వివాదాలు లేకుండా హక్కులు కల్పిస్తామని చెప్పారు. హనుమకొండ: భూమి అంటే ఆత్మగౌరవం విశ్వాసం.. ఆ భూమికి సంబంధించిన సమస్య వస్తే పడే తిప్పలు రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దని భూ భారతి చట్టం లో కొత్త నిబంధనలు తీసుకొచ్చామని కాకతీయ కాలం నుంచి అనేక భూ సంస్కరణలు ఉన్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ, భీమదేవరపల్లి మండలం, ములకనూరు గ్రామంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా..2లో

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం




- మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించిన మంత్రులు
- 2026 మార్చి నాటికి హార్బర్ పూర్తి లక్ష్యమని మంత్రి జనార్దన్
- ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడి

అమరావతి : మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను 2026 మార్చి నాటికి పూర్తిచేసి,

# మే 2న అమరావతికి ప్రధాని

- ప్రధాని మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారు
- మే 2న రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- ఏపీలోని 26 జిల్లాల ప్రజలూ తరలిరానున్నారు.
- ప్రజలు సభకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం
- ప్రధాన వేదికపై మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులు కానున్నారు.




అమరావతి : రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై అధికారిక షెడ్యూల్ ఖరారైంది. మే 2న ప్రధాని తిరువనంతపురం నుంచి మధ్యాహ్నం 2:50 గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా అమరావతి చేరుకుంటారు. 3:25 గంటలకు ప్రధాన వేదిక వద్దకు వస్తారు. మధ్యాహ్నం మూడున్నర నుంచి 4:45 గంటల వరకూ రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత 4:45 గంటలకు హెలికాప్టర్‌లో విజయవాడ విమానాశ్రయానికి వెళ్తారు. అక్కడి నుంచి నేరుగా ప్రధాని మోదీ ఢిల్లీ చేరుకుంటారు. మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.

## ఐదేళ్లలో వ్యవసాయ

## రంగాన్ని నిర్లక్ష్యం చేశారు..

## మంత్రి నిమ్మల విసుర్లు

- వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఐదేళ్లలో రైతు సమస్యలను పరిష్కరించడంలో జగన్ విఫలం అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.



పశ్చిమగోదావరి: ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇవాళ(సోమవారం) పాలకొల్లు మండలం లంకలకోడేరు, మిగతా..2లో

- కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు.
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని

అమరావతి : రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు మరో నాలుగు రోజులపాటు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. వాతావరణ అనిశ్చితి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## ఎండ, వాన.. తాజాగా పిడుగులు..

## ఏపీలో చిత్రవిచిత్ర వాతావరణం..

మంగళవారం (29-04-25) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బుధవారం (30-04-25) శ్రీకాకుళంలో రెండు మూడు చోట్ల భారీ వర్షాలు, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీసత్యసాయి,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా..2లో

## మన పిల్లలు ప్రపంచ స్థాయి సేవలు అందించే

# స్థాయికి ఎదగాలి

- అమరావతిలోని విట్ యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొత్తగా ఆలోచించడం ద్వారా యువత విజయం సాధించాలని వెల్లడి
- ఉగ్రవాదుల దాడులు భారత్?ను ఏమీ చేయలేవు, వారికి తగిన బుద్ధి చెబుతామని సీఎం చంద్రబాబు
- మన పిల్లలు ప్రపంచ స్థాయి సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




అమరావతి : విద్యార్థులు చదువు తర్వాత ఉద్యోగంతో సంతృప్తి చెందకుండా గ్లోబల్ సిటిజన్స్?గా ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రోసాఫ్ట్, గూగుల్?తో పాటు అంతర్జాతీయ సంస్థలు భారతీయులు, తెలుగు వారి నాయకత్వంలో నడుస్తున్నాయని తెలిపారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా

# అవార్డును అందుకున్న బాలయ్య

- సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం
- ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు
- భారతీయ సినిమా రంగానికి, సమాజానికి నందమూరి బాలకృష్ణ అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీ : ప్రముఖ సినీ నటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పౌర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ సంప్రదాయ తెలుగు వస్త్రధారణ అయిన పంచెకట్టులో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. భారతీయ సినిమా రంగానికి, సమాజానికి నందమూరి బాలకృష్ణ అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఈ పద్మ భూషణ్ అవార్డును ప్రకటించిన విషయం విదితమే. నటుడిగా చిత్ర పరిశ్రమకు చేసిన సేవలతో పాటు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా అందిస్తున్న సేవలను పరిగణనలోకి తీసుకుని ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. దివంగత ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ, తన సుదీర్ఘ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకుల మిగతా..2లో

### ఎండ, వాన.. తాజాగా పిడుగులు..

## ఏపీలో చిత్రవిచిత్ర వాతావరణం..

ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. అలాగే రేపు విజయనగరం జిల్లా బాడంగి,బొబ్బిలి,దత్తిరాజేరు,గుర్ల,కొత్తవలస మండలాలు, పార్వతీపురంమన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి,సీతానగరం మండలాల్లో వడగాలులు(08) ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు 40-42 మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. సోమవారం వైఎస్సార్ జిల్లా సిద్ధవటంలో 41.1, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో 41, నంద్యాల జిల్లా రుద్రవరంలో 40.6, తిరుపతి జిల్లా సూళ్లూరుపేట 40.5, విజయనగరం కొత్తవలస, పల్నాడు జిల్లా నరసారావుపేటలో 40.3 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎండ తీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## మే 2న అమరావతికి ప్రధాని

ఇందులో భాగంగా సభ కోసం 3 వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులు కానున్నారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఉండనుంది. దానిపై వంద మంది ఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదిక ఉంటుంది. అమరావతి హిస్టరీ, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని మోదీకి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు. : సుమారు ఐదు లక్షల మంది సభకు హాజరవుతారని అంచనా. ఏపీలోని 26 జిల్లాల ప్రజలూ తరలిరానున్నారు. దానికి తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు వచ్చే వారెవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రజలు సభకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం చేస్తున్నారు. 11 చోట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేస్తున్నారు. ప్రయాణానికి ఇబ్బంది లేకుండా రూట్‌మ్యాప్‌ను త్వరలో ప్రకటించనున్నారు. అదేవిధంగా ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆ రోజు సాయంత్రం వాతావరణంలో స్వల్పంగా మార్పులు ఉండొచ్చనే సమాచారంతో ఒకవేళ జల్లులు పడినా సభకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న బాలయ్య

గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇప్పటికీ యువ కథానాయకులకు దీటుగా వరుస సినిమాల్లో నటిస్తూ తన ఉత్సాహాన్ని చాటుకుంటున్నారు. మాస్, యాక్షన్ చిత్రాలతో పాటు, పౌరాణిక, చారిత్రక, సాంఘిక పాత్రలలో కూడా తనదైన నటనతో మెప్పించారు. గతంలో కూడా ఆయన అనేక ఫిలింఫేర్, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలు అందుకున్నారు.

## ఆధార్ లాగ భూ భారతి వచ్చింది..

ఈ వంగర బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఎన్నో భూ సంస్కరణలు తెచ్చారని, గతంలో గ్రామంలో భూమి ఎవరిది అంటే చెప్పే పరిస్థితి నోటి మాట మీద ఉండేదని, తరువాత సాధాబైనమాలు.. రిజిస్ట్రేషన్‌లు వచ్చాయన్నారు.

### ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ విచారణ వాయిదా..

ఒక్క భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి వచ్చిందని, ధరణి వచ్చిన తరువాత భూ సమస్యలు వచ్చాయని.. ఒకరి భూమి మరొకరికి వచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎమ్మార్వో లు పరిష్కారం చేసే పరిస్థితి లేదని.. ఆధార్ లాగ భూధార్ వచ్చిందన్నారు. భూమి రికార్డులు వెరిఫై చేసి ఎలాంటి వివాదాలు లేకుండా హక్కులు కల్పిస్తామని చెప్పారు. గతంలో భూమి కొంటే పహాని అడిగేదాని, 2014 తరువాత పహాని లేదని.. దీంతో అనేక సమస్యలు వచ్చాయన్నారు. 30 ఏళ్ల క్రితం భూమి అమ్మిన భూస్వామి ధరణి తరువాత అదే భూమి ఆయన పేరు మీద వచ్చిందన్నారు. ధరణి వచ్చిన తరువాత 40 లక్షల భూ సమస్యలు వచ్చాయని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని భూ పంచాయితీలు లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. భూమి విషయంలో అనేక పొరపాట్లు చేశారని..అనేక వేధింపులు జరిగాయని..ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. నిజమైన హక్కుదారుడికి భూమి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. గ్రామాల్లో భూమి గురించి తెలిసిన వాళ్ళు ఉన్నారని, ఇంకా ఏదైనా మంచి చెప్తే చేస్తామని అన్నారు. 'భూ భారతి చట్టం రైతులకు చుట్టం'.. అని.. భూ సమస్యలు రాకుండా మీ శాసన సభ్యుడిగా మీ గౌరవాన్ని కాపాడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

### కేసీఆర్.. మేం అనుకుంటే మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం'

రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు. 'వందల కోట్ల అవినీతి సొమ్ముతో మీటింగ్ పెట్టుకున్నారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి సీఎం స్థాయి నాయకులు. ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారంటే నవ్వుకుంటున్నారు. నిన్ను ఫాంహౌస్ కు ఎందుకు పరిమితం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు. దమ్మింటే రా.మీరు నిర్మించిన ప్రాజెక్టులు ఎందుకు కూలిపోతున్నాయి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం. వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పదేళ్లలో జిల్లా అభివృద్ధి కుంటుపడింది. జిల్లాలో రైతులకు మేలు జరగలేదు. బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మంచి జరుగుతుంది. కానీ బీఆర్ఎస్ కుటుంబ పాలనలో కాదు. తెలంగాణ కోసం కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేశారు. నిన్నా మొన్న రాజకీయాల్లోకి వచ్చినోళ్లు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి ఏదేదో మాట్లాడుతున్నారు' అని మండిపడ్డారు.

## పరిధి దాటని తెలుగు కవిత

నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు () లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు () మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు () అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా?

## మన పిల్లలు ప్రపంచ స్థాయి సేవలు అందించే స్థాయికి ఎదగాలి : సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. అమరావతిలో ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో కేవలం ఏపీ విద్యార్థులే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల విద్యార్థులు ఉండాలని, అప్పుడే విద్యార్థులు గ్లోబల్ సిటిజన్స్?గా తయారవుతారని చెప్పారు. త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. స్టార్టప్ కంపెనీలకు సాయం : పారిశ్రామికవేత్తలు, విద్యా సంస్థలను కలిపి స్టార్టప్ కంపెనీలకు అవసరమైన వాతావరణం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మన పిల్లలు ప్రపంచ స్థాయి సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వాట్సప్ సేవ ద్వారా ప్రజలకు పరిపాలన, ప్రభుత్వ సర్వీసులు దగ్గర చేశామని వెల్లడించారు. వాట్సప్ ద్వారా వెయ్యి రకాల సేవలు అందిస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 కు మార్గ సూచి రూపొందిస్తున్నామని, తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచడం కోసం పని చేస్తున్నామని చెప్పారు. సమస్యలకు రియల్ టైం పరిష్కారాలు : ఉగ్రవాదుల దాడులు భారత్?ను ఏమీ చేయలేవు, వారికి తగిన బుద్ధి చెబుతామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. సంఘటితంగా ఉండి దేశాన్ని రక్షించుకునే శక్తి భారతీయులకు ఉందన్నారు. రియల్ టైం డేటాతో సమస్యలకు రియల్ టైం పరిష్కారాలు సూచిస్తున్నట్లు వివరించారు. ఒకప్పుడు జన్మభూమి కార్యక్రమం కోసం చాలామంది పని చేశారని, ఇప్పుడు మార్గదర్శి బంగారు కుటుంబం కోసం కలిసి రావాలన్నారు. పేదరికం లేని సమాజం నిర్మించాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఆలోచించడం ద్వారా యువత విజయం సాధించాలన్నారు. అమరావతిలో 5 లక్షల మంది విద్యార్థులు చదవాలని ఏపీని ఇన్నోవేషన్ కేంద్రంగా మార్చాలని సూచించారు. అమరావతిని క్లీన్ అండ్ గ్రీన్, బ్లూ గ్రీన్ సిటీగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా : అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు..

మొదటి పేజీ తరువాయి



వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

చెత్త సేకరణకు ప్రాధాన్యం: మంత్రి నారాయణ

విజయవాడ: చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ఇవాళ(సోమవారం) స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు. ఈ చెత్తనంతా వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ తెలిపారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ స్వయంగా సీఎం చంద్రబాబు పాల్గొంటున్నారని గుర్తుచేశారు. స్వచ్ఛత ప్రాధాన్యం తెలిసేలా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి.. ఎలాంటి ప్రచారం నిర్వహించాలనే దానిపై అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడికి వెళ్తున్నా అక్కడ వ్యర్థాల విషయంలో ఆయా ప్రభుత్వాలు తీసుకున్న ఉత్తమ విధానాలను ఏపీలో అమలు చేసేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. చెత్తపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్‌పై చైతన్యం కలిగించాలని అన్నారు.

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి



ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ తెలిపారు. ఈ లక్ష్యంతోనే హార్బర్ నిర్మాణ కాలపరిమితిని రెండోసారి పొడిగించినట్లు ఆయన తెలిపారు. సోమవారం నాడు మచిలీపట్నంలో నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ పనుల పురోగతిని మంత్రులు బీసీ జనార్దన్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని, సుమారు రూ. 422 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. అయితే, కొన్ని కీలక పనుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను రూ.3500 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీ మౌత్ సమస్య పరిష్కారానికి సాంకేతిక నివేదిక కోసం చెన్నైకి పంపామని, అది 45 రోజుల్లో వస్తుందని, ఆ తర్వాత ఆ పనులు కూడా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ హార్బర్ పూర్తయితే, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని జనార్దన్ పేర్కొన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తూ, స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని హోం మంత్రి అనిత అన్నారు. రాజధాని అమరావతి కోసం కోసం మహిళలు ఎన్నో పోరాటాలు చేశారని, గత ప్రభుత్వ హయాంలో వారిపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆమె విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ రాక ఒక శుభపరిణామమని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి అనిత కోరారు.

## ప్రజల సొత్తుని అన్నిరంగాల్లో దోచుకున్నారు..

మొదటి పేజీ తరువాయి




బీజేపీ గురించి నిన్నటి సభలో కేసీఆర్ కనీసం మాట్లాడలేదని అన్నారు. కేసీఆర్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిన్నటి సభలో కేసీఆర్ మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని అన్నారు. ఆ సభలో జనాలకంటే ఎక్కువ విస్కీ బాటిల్స్ ఉన్నాయని ఎద్దేవా చేశారు. సభలో మహిళలు కనిపించలేదని అన్నారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని మహేష్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. అధికారం నుంచి దిగిపోయిన తర్వాత కూడా కేసీఆర్ అబద్ధాలతో మభ్యపెట్టడానికి చూస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. అతి తక్కువ సమయంలో ప్రజాధనాన్ని దోచుకున్న కుటుంబం కేసీఆర్‌దని ఆరోపించారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబం గురిచి మాట్లాడే స్థాయి కేసీఆర్‌ది కాదన్నారు. దొంగ పాసుపోర్టులు చేసుకునే కేసీఆర్‌కు కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హతే లేదని అన్నారు. కాంగ్రెస్ వల్లే కేసీఆర్ కుటుంబం ఈ స్థాయిలో ఉందని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత సోనియగాంధీ తెలంగాణ ఇవ్వటం వల్లనే కేసీఆర్ కుటుంబం కాస్ట్లీ కార్లలో తిరుగుతుందని ఆరోపించారు. కేసీఆర్ దరిద్రపు, దుష్టపాలన గురించి ప్రజలు మరిచిపోయారని అనుకున్నావా.. ఎప్పటికీ మర్చిపోరని మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. 420 వైఫల్యాలు కేసీఆర్‌వి ఆయన చేసిన మోసాల గురించి సభలో ఎందుకు చెప్పుకోలేదని మహేష్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కనీసం ఆలోచన లేకుండా కేసీఆర్ తన కుటుంబం బాగుకోసం కాళేశ్వరం కట్టారని విమర్శించారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చిన వారికి ఒక్క పదవి ఇవ్వకపోగా ..తన కుటుంబానికే అన్ని పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్‌లో మాట్లాడుకునే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో విద్య, వైద్యం నిర్లక్ష్యం చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో వడ్ల కుప్పలపై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నది మర్చిపోయారా అని ప్రశ్నించారు. తాము చేసిన కులగణనపై కనీసం కేసీఆర్ నోరు విప్పలేదని మండిపడ్డారు. కవిత, హరీష్ రావుని సభలో పట్టించుకోలేదన్నారు. జన్వాడ ఫాంహౌస్ ఎవరివి.. వాటికోసం జీవోలు మార్చారని ఆరోపించారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాంహౌస్‌కే పరిమితం కావాలని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ప్రజల సొత్తుని అన్నిరంగాల్లో దోచుకున్నారని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు.

## దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా

సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను. చదవండి: ' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఝుతీఅవ్ఎ% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, %ఝం% (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన!



అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. %ఉష్ట్రవఅ% అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# జాతికి సేవ చేసే గుమ్మేట మూగబోయినది.

## తూర్పాటి మనోహర్.



కర్నూలు : నగరంలోని ఎన్ టి ఆర్ బిల్డింగ్ నందు నివసిస్తున్న సంకుల రమణమ్మ గత కొన్ని సంవత్సరాల నుంచి బేడ బుడగ జంగం జాతి ఉద్యమాలలో తమదైన శైలిలో బుర్రకథ కళానైపుణంలో భాగంగా, తమ భర్తతో పాటు ఆమె (సంకుల రమణమ్మ) గుమ్మేట నాదాని వాయిస్తూ, జాతి పోరాటంలో ఎంతో కృషి చేశారు. అలాంటి మహిళా మరణించడం బాధ కలిగిస్తుంది. ఆమె యొక్క సేవలను ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం తరపున మరవలేమని తెలియజేసుకుంటూ, జోహార్లు, జోహార్లు సంకుల రమణమ్మ గారికి ఘన నివాళులు ఆ జాతి నేత తూర్పాటి మనోహర్ బృందం నివాళులర్పించడం జరిగినది. సంకుల రమణమ్మ ఆత్మ శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, ఆమె యొక్క భర్త మనోధైర్యం కలిగి ఉండేలా చూడాలని దైవాన్ని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ధూపం మాధవరావు, రంగస్వామి, చిన్న రాముడు, బైల్ పార్టీ జమ్మయ్య, పెద్ద చింతలయ్య, నడిపి చింతలయ్య, గానియ భాస్కర్ మొదలగువారు పాల్గొన్నారు

# పత్తికొండ డివిజన్ లొ కురిసిన వాన

ఏప్రిల్ 28, పత్తికొండ :- పత్తికొండ రెవిన్యూ డివిజన్ లొ ఆదివారం సాయంత్రం వర్షం కురిసింది. డివిజన్ పరిధిలోని చిప్పగిరి మండలం లొ 26.8 మిమి, కృష్ణగిరి మండలంలో 12.8 మిమి, తుగ్గలి మండలంలో 12.2 మిమి, మద్దికేర మండలంలో 11.6 మిమి, పత్తికొండ మండలంలో 7.8 మిమి, హాలహర్వి మండలంలో 5.8 మిమి, ఆలూరు మండలంలో 5.2 మిమి, ఆస్పరి మండలంలో 5.0 మిమి, దేవనకొండ మండలంలో 4.8 మిమి వర్షం కురిసిందని, డివిజన్ లొ మొత్తం 92.0 మిమి, సరాసరి 10.2 మిమి వర్షం కురిసిందని సంబంధిత రెవిన్యూ అధికారులు తెలిపారు.



# వక్ఫ్ బోర్డ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

## - ముస్లిం జే ఏ సి కమిటీ డిమాండ్.



కర్నూలు సిటీ : వక్ఫ్ బోర్డ్ రాజ్యాంగం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మత మైనారిటీ లందరూ కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు వాక్ఫ్ బోర్డ్ వ్యతిరేకంగా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. కర్నూల్ కొత్త బస్టాండ్ ఇదిగా మసీదు దగ్గర నుండి నుండి కొత్తపేట మసీదు దగ్గర నుండి ఉస్మానియా కాలేజ్ దగ్గర నుండి మూడు ర్యాలీలు రాజ్ విహార్ సెంటర్ మీదుగా సెంటర్లో మీదుగా కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కర్నూలు జిల్లా పి. రంజిత్ భాష కలెక్టర్ కి మెమరాంటం ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ ,భారతీయ జనతా పార్టీలు , వక్ఫ్ బోర్డ్ బిల్లుకు మద్దతుగా పార్లమెంటులో లోక్సభ వక్ఫ్ బోర్డ్ బిల్లును పాస్ చేయడం చాలా బాధాకర విషయం అని అన్నారు. ఈ వక్ఫ్ బోర్డ్ బిల్లును వెంటనే వద్దు చాలని డిమాండ్ చేశారు.కర్నూలు కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ముస్లిం సోదరులను మరియు క్రైస్తవ మత మైనార్టీల అందరిని కూడా దీనికి మద్దతుగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ల పేద ఓసీల బహుజనులు అందరూ ఐక్యతగా ఉండి ఈ నల్ల చట్టాలను నియంత్రించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడాలని ముస్లింల హక్కులను క్రైస్తవ హక్కులను మరియు సిక్కు లు బుద్ధిస్టులు హిందువులు ప్రతి ఒక్కర హక్కులను కాపాడుకునేది రాజ్యాంగం మాత్రమే రాజ్యాంగాన్ని నేటి కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది తాను అనుకూలంగా సవరణలను ఆర్డినెన్స్ను ఆర్టికల్స్ ను తయారు చేసుకొని భారతదేశ ప్రజలను రాష్ట్ర ప్రజలను ఇబ్బంది కలగజేస్తున్నారు నేటి భారతీయ జనతా పార్టీ కాబట్టి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఈ బిల్లును ఆమోదం తెలిపినందుకు వెంటనే బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏ హమీద్ పెరలేషన్ ఆఫ్ ముస్లిం అసోసియేషన్ ప్రెసిడెంట్ , ముస్లిం జేఏసీ కో కన్వీనర్, మౌలానా సయ్యద్ జాకీర్ అహ్మద్ , ముస్లిం వక్ఫ్ బోర్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ , బహుజన్ సమాజ్ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జై రాజ్ జిల్లా కార్యదర్శి దాసరి ఎర్రన్న, గాడి అరుణ్ కుమార్ జిల్లా ఇన్చార్జ్ , జనరల్ సెక్రెటరీ సలీం భాష, సిటీ కన్వీనర్ రాజ్ కుమార్ అంబెడ్కర్ , సిటీ అధ్యక్షుడు షేక్ సాదిక్ అలీ తో పాటు నగరంలోని ముస్లింలు క్రైస్తవులు ఎస్సీ ఎస్టీలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .




# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య అత్యంత బాధాకరం

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు




కర్నూలు : ఆలూరు నియోజకవర్గం దారుణ హత్య అత్యంత భాగాకరమని మాజీ ఎమ్మెల్సీ మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సంఘటన స్థలానికి చేరుకొని లక్ష్మీనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని. కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని లక్ష్మీనారాయణ ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని ముందుకు నడిపించాడని, పార్టీలకు అతీతంగా చట్టాన్ని అమలు చేసి అధికార, ప్రతిపక్షమా అని లేకుండా ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలని సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మొదలగువారు సందర్శించారు.

# కామ్రేడ్ సుదర్శన వర్మ జీవితం నేటి పోరాటాలకుఆదర్శం కావాలి .




ఆత్మకూరు : ఆత్మకూరు :కామ్రేడ్ సుదర్శన వర్మ జీవితం నేటి పోరాటా లకు ఆదర్శం కావాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్. స్వాములు లు అన్నారు. కామ్రేడ్ సుదర్శన్ వర్మ 57వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సుదర్శన వర్మ భూస్వామ్య హంతకుల చేతిలో హత్య గావించబడ్డారని వెలుగోడు ప్రాంతంలో దున్నేవాడికే భూమి కావాలని భూస్వాములను ఎదిరించి పేదలకు భూములు పంచిన చరిత్ర వీరికుందని వారన్నారు. వెలుగోడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా జిల్లా పంచాయతీ కమిటీ మెంబర్ గా సుదర్శన వర్మ పేదలకు రైతులకు కష్టజీవులకు సేవలు చేశారని తను నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి జీవితాంతం పనిచేశారు. ప్రజల యొక్క మద్దతు సంపూర్ణంగా ఉండడంతో భూస్వామ్య గుండాలు వారి పెత్తనం జరగదని భావించి 1968లో సుదర్శన వర్మను అతి దారుణంగా చంపారు . కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు అండగా ఉన్నంతకాలం పేదల ఈ దేశంలో ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ ఉంటుందని వ్యక్తులను చంపినంత మాత్రాన కమ్యూనిస్టు పార్టీ అంతం కాదని వారు అన్నారు. నేడు దేశంలో కులాలు మతాలు ప్రాంతీయ తత్వాలతో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందని సంపన్నులకు రాయితీలుస్తూ పేదలు బడుగు బలహీన వర్గాలకు పన్నులు వేస్తూ పేదలను మరింత పేదలుగా చేస్తుంది.ఈ దేశం విభిన్నకులాలు, మతాలు సాంప్రదాయాలు కలగలిపిన దేశం భారతదేశం అటువంటి భారతదేశంలో కలుషిత రాజకీయాలు చేస్తూ వ్యక్తుల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ హిందువులు ముస్లింలు క్రైస్తవులు దళితుల మధ్య విభేదాలు సృష్టించి అధికారంలో కొనసాగాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది. బిజెపి ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు కష్టజీవుల నష్టం చేసే %రూ% విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అంతమైతేనే తప్ప భారత రాజ్యాంగానికి రక్షణ లేదని వారు అన్నారు. కామ్రేడ్ సుదర్శన వర్మ స్ఫూర్తితో మరింత పోరాటాలను ఉధృతం చేయాలని వారి ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, వీరన్న, షైక్ ఇస్మాయిల్, మండల నాయకులు చందావారి వెంకటేశ్వర్లు,మహమ్మద్, గణపతి,బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ముస్లిం క్రిస్టియన్ సిక్కు సోదరులు స్వయం ఉపాధి మైనారిటీ సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోండి.

నంద్యాల. : రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషితో నంద్యాల పట్టణంలో నూతనంగా 278 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి - ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో నంద్యాల పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో మైనార్టీల స్వయం ఉపాధిని పెంపొందించేందుకు సబ్సిడీ రుణాల కొరకు 342 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం స్వయం ఉపాధి కొరకు ఒక్క సబ్సిడీ రుణాన్ని కూడా అందించకుండా మైనార్టీ ప్రజలను దగా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచినా మొదటి సంవత్సరంలోనే 342 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మందికి స్వయం ఉపాధి కొరకు సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. కావున తెలుగుదేశం పార్టీ నంద్యాల నాయకులు ఈ సదవకాశాన్ని నంద్యాల ప్రజలు ఉపయోగించుకునేలా వారికీ అవగాహన కల్పించి వీలైనంత ఎక్కువమందికి సబ్సిడీ రుణాలను అందించేలా కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కృషితో 278 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరవ్వడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను నేరుగా



కలిసి వారికీ పెన్షన్ అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. అదే



తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు సమూచిత స్థానం మరియు గుర్తింపు



విధంగా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క



తప్పక ఇస్తామని పార్టీని మరింత ప్రజలకు చేరువ చెయ్యాలని ఈ

# శ్రీసిటీని సందర్శించిన జపాన్ రాయబారి

## - జపాన్ పరిశ్రమలకు అత్యంత అనువైన స్థావరంగా ప్రశంస



శ్రీసిటీ, : భారత్ లోని జపాన్ రాయబారి ఒనో కెయిచి సోమవారం శ్రీసిటీని సందర్శించారు. గత నవంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇది ఆయన మొట్టమొదటి శ్రీసిటీ పర్యటన. చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ తకహషి మునియో, ఇతర అధికారులతో కలిసి పర్యటనకు విచ్చేయగ, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. తొలిసారి శ్రీసిటీ సందర్శనే అజెండాగా జపాన్ రాయబారి ఇక్కడ పర్యటనకు రావడం తమకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా డా. సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. రాయబారికి శ్రీసిటీ ప్రగతిని వివరిస్తూ, 31 దేశాలకు చెందిన 235 కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ, దేశంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాల్లో ఒకటిగా పేర్కొన్నారు. జపనీస్ సంస్థలకు భారతదేశంలో రెండవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవించిందన్నారు. భారీ కంపెనీలతో పాటు పలు అనుబంధ పరిశ్రమలతో శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ప్రధానంగా ఆయన దృష్టికి తెచ్చారు. పరిశ్రమ, విద్య, సుస్థిరత మూలస్తంభాలుగా అభివృద్ధి నమూనాను పెంపొందించడంలో శ్రీసిటీ నిబద్ధతను వెల్లడించారు. శ్రీసిటీ అభివృద్ధి, వ్యాపార అవకాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన చర్చలు జరిపారు. జపాన్ పెట్టుబడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర వహించడంతో పాటు ఇండో-జపాన్ ఆర్థిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో శ్రీసిటీ చేస్తున్న చురుకైన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. జపాన్ లోని హిరోషిమా, టొయామా, ఎహైమ్ ప్రాంతాల వ్యాపార ప్రతినిధులు ఇటీవలి శ్రీసిటీ సందర్శనలను ఉటంకిస్తూ, జపనీస్ వ్యాపారవేత్తలకు శ్రీసిటీ అత్యంత అనువైన గమ్యస్థానంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జపాన్ పెట్టుబడిదారులకు శ్రీసిటీ వ్యాపార అనుకూలతలను సిఫారసు చేస్తానన్నారు. శ్రీసిటీలోని వివిధ జపనీస్ కంపెనీలకు చెందిన ఉన్నతాధికారులతో లంచ్ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం, యాజమాన్య సహకారం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కంపెనీల ప్రతినిధులు, తమ అభిప్రాయాలను, ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. తదనంతరం స్థానిక డైకిన్, యూనిచార్మ్ పరిశ్రమలను సందర్శించి, అక్కడ ఉత్పత్తులు ఇతర కార్యకలాపాలను పరిశీలించారు. జపాన్ పెట్టుబడులకు శ్రీసిటీ అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతోందన్న అంశాన్ని రాయబారి సందర్శన మరింత బలపరుస్తుంది. స్థానిక జపాన్ కంపెనీలు వ్యక్తపరచిన అనుకూల భావన, భారత్-జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేసి, శ్రీసిటీలో పెట్టుబడులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

# ఏ ఐ ఎస్ ఏ ఐక్య ప్యానల్ విజయం

### విద్యపై దాడులకు, ప్రైవేటీకరణకు గట్టి ప్రతిస్పందన!

### ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్



అన్నమయ్య జిల్లా : ఏ ఐ ఎస్ ఏ ఉమ్మడి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లకుమార్ మాట్లాడుతూ..ఉద్యమాల పురిటి గడ్డ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ , ఏ ఐ ఎస్ ఏఅడ్డా గా మరోసారి చరిత్ర సృష్టించింది. ఏ ఐ ఎస్ ఏ - డి ఎస్ ఏ ఐక్య ప్యానల్ 2025 జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. ఈ విజయం కేవలం ఓటు గెలుపు కాదు, ప్రైవేటీకరణ, మతవాద దాడులు, విద్యపై దాడులకు గట్టి సమాధానం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, విద్య హక్కులు అన్న వాటిని రక్షించి, విద్యను వ్యాపారంగా మార్చే కుట్రలను విఫలమయ్యింది. ఇది విద్యా వ్యాపారం, మతోన్మాదంపై, విద్య కాషాయీకరణ పై,సమాజంపై దాడులకు గట్టి సమాధానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ అశోక్ సంతోష్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన...

# కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైమ్ : కాంగ్రెస్ ఆలూరు ఇన్చార్జి లక్ష్మీనారాయణ దారుణ హత్య నేపథ్యంలో హత్య జరిగిన సంఘటన స్థలాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం పరిశీలించారు. ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ (60) ఆదివారం దారుణహత్యకు గురయ్యారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి స్వగ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరికి కారులో వెళుతుండగా గుంతకల్లు పట్టణ శివారులోని చిప్పగిరి రైల్వే బ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్ద గుర్తు తెలియని దుండగులు (ఏపీ03 వై 1899) టిప్పర్ తో కారును వేగంగా ఢీకొట్టి లక్ష్మీనారాయణను ఆదివారం హత్యకు గురి చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాల పై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. జిల్లా ఎస్పీ తో పాటు ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్, చిప్పగిరి ఎస్సై సతీష్ , మంత్రాలయం ఎస్సై శివాంజల్ ఉన్నారు.



# పాలిటెక్నిక్ ద్వారా చిన్న వయస్సులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

### విద్యార్థులు విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి

### టీజీవీ కళాక్షేత్రంలో విద్య అకాడమి కల్చరల్ అండ్ మోటివేషన్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్



కర్నూలు : విద్యార్థులు విద్యతో పాటు విలువలు, సామాజిక సేవ దృక్పథం పెంపొందించుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని టీజీవి కళా క్షేత్రం నందు విద్య అకాడమిలో పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు కల్చరల్ అండ్ మోటివేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ శామ్యూల్ పాల్ గారు మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. పాలిటెక్నిక్ చదవడం ద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొంది చిన్న వయసులోనే స్థిరపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య అకాడమి డైరెక్టర్ కె వెంకటేశ్వరమ్మ, రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు, విద్యావేత్తలు డాక్టర్ కెవి సుబ్బా రెడ్డి, జి పుల్లయ్య, డాక్టర్ కొట్టే చెన్నయ్య, కార్తీక్ నాయుడు, రఘు వీర్, బాల రాజు, చింతలపల్లి రామకృష్ణ, టి గోపీనాథ్, అంచ పెద్దస్వామి, బుర్రా చంద్ర మోహన్, సురేంద్ర బాపూజీ, ముద్దం మధు సుదన రావు, రిటైర్డ్ ఆర్టీవో కోనేటి చంద్రబాబు, ప్రముఖ జర్నలిస్టు వడ్ల శ్రీకాంత్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ సాన మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాల కుల విద్యార్థిలకు విద్యా ప్రతిభ అవార్డుతో సన్మానము .





ఆదోని : మాల కుల అభ్యుదయ దళిత సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అంబేద్కర్ భవన్లో ఈ సంవత్సరముగాను అనగా 2025 విద్యా సంవత్సరం లో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థినీలకు విద్యా ప్రతిభ అవార్డుతో సన్మానించి సత్కరించడం జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకొని మాల పెద్దలు సి ఆర్ స్వామి, కళ్ళు పోతుల రంగన్న, మల్లికార్జున, ఆంజనేయులు, ఆధ్వర్యంలో మాల కుల బాంధవులు సమక్షంలో ఆదోని డివిజన్లోని వివిధ మండలాలలో, గ్రామాలలో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలను సాధించిన 1) చాగి మహేశ్వరీ ఎం పి సీ లో 1000/967 మార్కులు, 2) మాల రాఘవేంద్ర నాగనాతనహళ్లి గ్రామం 1000/958 మార్కులు అలాగే పదవ తరగతి ఫలితాలలో 1) సాయి నందిని హెబ్బటం గ్రామం 600/596 మార్కులు 2)మాల రుత్విక సాయి ఆదోని 600/581 మార్కులు 3) మాల సాయి సాంకేత్ ఆదోని 600/585 మార్కులు 4) సూర్య తేజ ఆదోని 600/576 మార్కులు అలాగే ఈ మధ్య కాలంలో డా బి ఆర్ అంబేద్కర్ అవార్డు, యుద్ధనౌక ప్రజాకవి గద్దర్ అన్న అవార్డు, అలాగే డా ఏ పి జె అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న బహుజన మీడియా సంపాదకులు బూదురు శ్రీనివాస్ గారిని ఏడుగురు ని ఘనంగా సన్మానించడం జరిగిందని అభ్యుదయ దళిత సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైపి గంగాధర్, బి బాలాజీ, కోదండ, వీరేష్, సుంకన్న, కుంకునూరు వీరేష్,వన్నూరప్ప, బొజ్జప్ప,తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా బి.సి. కుల గణన చేపట్టాలని, 52%రిజర్వేషన్లు అమలు చేయాలి



కడప : దేశ వ్యాప్తంగా బి.సి. కుల గణన చేపట్టాలని, 52%రిజర్వేషన్లు అమలు చేయాలనీ బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు కడప గ్రీవెన్స్ లో డిఆర్ఓ కి వినతిపత్రం అందజేసారు. దేశ వ్యాప్తంగా జనాభాలో 60% పైగా వున్న బి.సి. కులాలు నేటికి వెనుకుబాటు తనములో ఉన్నాయి. 1931వ సం?లో కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టారని, అప్పటినుండి నేటి వరకు కుల గణన చేపట్టలేదన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం కులాల వారీగా కుల గణన తక్షణం చేపట్టాలని మరియు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బి.సి. జనాభా సంఖ్య స్పష్టతతో పాటు సామాజిక, ఆర్థిక విద్యాపరమైన వెనుకుబాటు తనాన్ని రూపు మాపే దిశగా ముందుకు వెల్లగలుగుతారు. కనుక కుల గణన చేపడితే జనాభా శాతం మరియు సామాజిక స్థితిగతులను ఖచ్చితంగా గుర్తించవచ్చు. తద్వారా అందరికి న్యాయమైన అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ నిర్ణయం సమాజములో సమానత్వాన్ని సామాజిక న్యాయం ఖచ్చితంగా జరుగుతుంది. బి.సి.ల రక్షణ చట్టం 33% మహిళా రిజర్వేషన్లలో బి.సి. మహిళల వాటా తేల్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ప్రక్కన ఉన్న తెలంగాణ, తమిళనాడు, బిహార్ పలు రాష్ట్రాలల్లో కుల గణన చేపట్టారు. మన రాష్ట్రములో కూడా కుల గణన చేపట్టాలని రిజర్వేషన్లు అమలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ డిమాండ్

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ మెరుగుదలకు సమన్వయంతో పని చేయండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**నగరంలో ట్రాఫిక్ పరిస్థితులపై ట్రాఫిక్ నగర పోలీసులతో సమీక్షా సమావేశం**



అనంతపురం క్రైం : అనంతపురం నగరంలో ట్రాఫిక్ మెరుగుదలకు అంకితబావం, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్ కన్వెన్షన్ హాలులో ట్రాఫిక్ నగర పోలీసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. క్లాక్ టవర్, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, తాడిపత్రి బస్టాండు, పాతవూరు, గాంధీబజార్, ఎన్టీఆర్ సర్కిల్ , చంద్ర హాస్పిటల్ సర్కిల్, రుద్రం పేట సర్కిల్, బళ్లారి బైపాస్ కూడళి, జాతీయ రహదారిపైకి కలిసే సర్వీసు రోడ్లు, ప్రధాన రహదారులపై కొనసాగుతోన్న వాహనాల రాకపోకలను మరియు సిగ్నల్స్ సమీక్షించారు. ఆయా కేటాయించిన పాయింట్లలో పక్కాగా విధుల్లో ఉండటంతో పాటు ప్రజలు, వాహనదారులు అసౌకర్యానికి గురికాకుండా యాక్టివ్ గా పని చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంటు పెంచాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ , ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈసందర్భంగా సూచించారు. దీంతో ముగ్గురు పోలీసులు వేర్వేరుగా వారు వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ట్రాఫిక్ పోలీసులు ఈ సమావేశంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్, కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్, ట్రాఫిక్ ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా ఎస్పీ నిర్వహించిన కార్యక్రమానికి 78 పిటీషన్లు**



అనంతపురం : అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 78 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. నడవలేని స్థితిలో వచ్చిన వికలాంగులు, వృద్ధుల పిటీషన్లను కాన్ఫరెన్స్ హాలు బయటికి వచ్చి వారి నుండీ స్వీకరించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.

# సి హెచ్ ఓ ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.



పుట్టపర్తి రూరల్ , : వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ కింద సిహెచ్వోల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన సిహెచ్ ఓ ల శాంతియుత నిరసన, ధర్నా కార్యక్రమానికి సోమవారం మద్దతు తెలుపుతూ కొంతసేపు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన సిహెచ్వోలు ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం ముందు భాగాన బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని నినాదాలు చేశారు. గత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించిన మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుతమైన నిరసన నిరవధిక సమ్మె ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వారం రోజుల నుండి, జిల్లా కేంద్రాల వద్ద, కలెక్టర్ కార్యాలయాల వద్ద, రాష్ట్ర కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించలేదని అందుచేత నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు వారు తెలిపారు. 6 సంవత్సరాలు దాటిన సిహెచ్ఓ లను క్రమంబద్ధికరించాలని, నేషనల్ హెల్త్ మిషన్ లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన , ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలని. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం సీఏ జిల్లా అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నందీశ్వర్ రెడ్డి, చందన ,వేణుగోపాల్, పాల్గొని ప్రసంగించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డి ఎం అండ్ హెచ్వో ఫిరోజా బేగం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్, ధర్మవరం తాలూకా ప్రెసిడెంట్ శంకర్, ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీష్, ఏపీ జి ఈ ఏ ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సంఘం నాయకులు గఫూర్ ,దేవేందర్, రమణ ,రామాంజినప్ప, వారి ధర్నాకు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.

# జిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ కేటాయింపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ను మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ కలెక్టర్**

**అసిస్టెంట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సచిన్ రహర్**



అనంతపురం,:ప్రభుత్వం అనంతపురం జిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ ను కేటాయించింది. ఈ మేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ను నూతన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం నూతన అసిస్టెంట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మను కలిసి పూల మొక్క అందజేశారు. తదనంతరం కలెక్టరేట్ లోని అసిస్టెంట్ కలెక్టర్ ఛాంబర్ లో నూతన అసిస్టెంట్ కలెక్టర్ గా సచిన్ రహర్, బాధ్యతలు స్వీకరించారు. రాజస్థాన్ కు చెందిన సచిన్ రహర్ 2024 ఐ.ఏ.ఎస్ బ్యాచ్ కు చెందినవారు.

# ప్రజల నుండి వచ్చే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 231 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం**

**లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి**

**కిషోర్ వికాసం గోడపత్రికను ఆవిష్కరించిన**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి, : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ అమలలో భాగంగా పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 231అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడిఎస్ నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి నెలాఖరు నాటికి 100% లక్ష్యాన్ని సాధించాలని అధికారులు ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.రెవెన్యూ, సర్వే ,పోలీస్, పంచాయత్ రాజ్ మరియు ఏపీ ఎస్పీడీసీఎల్ విభాగాలు అత్యధిక గ్రీవెన్స్‌బిపెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు వారిచ్చిన హామీలు ఎన్ని పూర్తి చేసాము. సాధ్యమైతే జిల్లా పరిధిలో సమస్యను పరిష్కరించండి లేకపోతే రిమార్క్‌లను ప్రస్తావించి నివేదికను సమర్పించండి. ప్రతి శుక్రవారం జిల్లా ప్రణాళిక అధికారి, మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు తో, వివిధ శాఖలకు సంబంధించిన నెలసరి ప్రగతి నివేదికల పైన, పిజిఆర్ఎస్ లో వచ్చిన వినతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాలు నిర్వహించి. సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు రివ్యు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 1. ఎం వి వెంకటేష్ హిందూపురం పట్టణంలోని, ముక్కిడి పేట నివసించుచున్నాను. ఇంటి స్థలం మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు,2. రామగిరి మండలం, కుంటిమద్ది గ్రామంలో నివసించే కే ముత్యాలప్ప అను నేను సర్వేనెంబర్ 152.1 విస్తీర్ణం 0.85 సెంట్లు భూమి ఉన్నది సదరు భూమిని ఇతరుల పేరు మీద నమోదు చేసి ఉన్నారు. సమగ్ర విచారణ జరిపి మా భూమి నందు ఆన్లైన్లో మా పేర్లు నమోదు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు వినతుల అందజేశారు. 2.ధర్మవరం మండల పరిధిలోని మూడు బావుల సమీపంలో ఎజాంమెంట్ భూమి. 1.9 సెంట్లు భూమి, ఎం లక్ష్మమ్మ మా భూమి ప్రక్కన ఉన్న వారు ఆక్రమించుకొన్నారు. మా భూమిని సర్వే చేయించి పట్టాదారు పాస్ బుక్ ను మంజూరు చేయాలని కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎపిడి నరసయ్య పట్టు పరిశ్రమ శాఖ జివిం నాగరాజు , పశు సంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ జెడి పద్మావతి, ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్ ఎల్డీఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, జిల్లా రిజిస్టర్ గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధి, ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీ విజయం మీ కృషితోనే

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**నిజాయితీతో ప్రయత్నించండి - బ్రోకర్ల మాయలో పడవద్దు - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**మీ కలను మీరు సాకారం చేసుకోండి, స్వయంకృషితో ఉద్యోగ పొందండి - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**ధర్మవరం నియోజకవర్గంలో అక్రమాలకు ఆస్కారం లేదు - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**




ధర్మవరం ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్స్ విడుదలైన ఈ శుభ సందర్భంలో, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసేందుకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ తరపున, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నోటిఫికేషన్స్ వెలువడిన నేపథ్యంలో, కొంతమంది దళారులు, బ్రోకర్లు "మేము మంత్రిగారితో మాట్లాడతాం, ఉద్యోగాలు ఇప్పిస్తాం" అంటూ డబ్బులు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. ఎవరూ కూడా వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీ పరీక్షలు పూర్తిగా ట్రాన్స్పరెంటుగా, మెరిట్ ఆధారంగా జరుగుతాయని స్పష్టం చేశారు. మీరు మీ చదువుతో, మీ కృషితో ఉద్యోగాలు సాధించాల్సిన అవసరం ఉందని, దళారీలను నమ్మకుండా స్వయంకృషితో విజయాన్ని అందుకోవాలని కోరారు. అదే విధంగా, మంత్రిగారి కార్యాలయం పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు, అధికారులను భ్రష్టుపట్టించే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల గురించి వెంటనే మాకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తురు. ల్యాండ్ గ్రాబింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా మంత్రి పేరు ఉపయోగించినా, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హెచ్చరించారు. అవిశ్రాంతంగా ప్రజలకు సేవ చేయడం మాత్రమే మంత్రి కార్యాలయ ధ్యేయమని, డబ్బుకు ముడిపడి చేసే వ్యవహారాలకు చోటు లేదని స్పష్టం చేశారు. చివరిగా, మళ్లీ ఒకసారి యువతీ యువకులకు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి దళారీల మాయలో పడకండి, నిజాయితీతో ప్రయత్నించి విజయాన్ని సాధించండి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే మాకు తెలియజేయడని హరీష్ బాబు పేర్కొన్నారు.

# అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలి

**జిల్లాలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం, : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీదారులకు సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 445 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని అర్జీదారులకు సూచించారు. ఆ స్లిప్పుల ద్వారానే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. తాను అసిస్టెంట్ కలెక్టర్ గా జిల్లాలో పని చేస్తున్నప్పుడు కళ్యాణదుర్గంలో సబ్ కలెక్టర్ గా శిక్షణ తీసుకుంటున్న సమయంలో అప్పటి డిప్యూటీ కలెక్టర్ రామారావు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం చూశానన్నారు. ఆ కోచింగ్ పొందిన వారిలో చాలామంది ఎస్ఐలుగాను, ఇతర హోదాలలో పనిచేస్తున్నారన్నారు. మే 25వ తేదీన యూపీఎస్సీ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్(ప్రిలిమినరీ) పరీక్ష - 2025 లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించడానికి ఏ ఆర్ జి రిఫ్లెక్షన్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. వారికి జిల్లా యంత్రాంగం నుంచి సహకారం అందించాలన్నారు. ప్రతిభ అనేది ఢిల్లీ, హైదరాబాదులాంటి పట్టణాల్లోనే ఉండదని, అనంతపురంలాంటి ప్రాంతాల్లో కూడా ప్రతిభ గలవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఆర్థిక, ఇతర సమస్యలు అడ్డుకారాదనే ఉద్దేశంతో సివిల్ సర్వీసెస్ లో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సివిల్ సర్వీస్ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు మే 4వ తేదీన ఒక ఎంట్రెన్స్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఆ పరీక్ష నిర్వహించే ప్రాంతం మరియు సమయం తర్వాత తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆ ఎంట్రెన్స్ టెస్ట్ లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి 20 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పశువులకు నీటి తొట్టెలను కూడా జిల్లాలో ఏర్పాటు చేయాల్సిందిగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంనకు సంబంధించి జిల్లా అధికారులకు లాగిన్ ఇవ్వడం జరిగిందని, ఆ లాగిన్ ను ఓపెన్ చేసుకొని వారి వారి శాఖలలో జరిగిన కార్యక్రమాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోనే జిల్లా పదకొండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఛత్తీస్ ఘడ్, గుజరాత్, రాజస్థాన్ లలో బాగా నిర్వహిస్తున్నారని, మన జిల్లాలో కూడా ఈ కార్యక్రమాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.కార్యాలయ పరిశుభ్రతపై జిల్లా అధికారులు రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ తనిఖీలకు తాను వచ్చినప్పుడు ఆ రిజిస్టర్ ను చూడటం జరుగుతుందన్నారు. చిత్తశుద్ధితో స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం జరగాల్సి ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలు బాగా ఉన్నాయన్నారు. కౌమార బాలికలు, బాల్యవివాహాలు, మహిళా సమస్యలపై మరింత శ్రద్ధతో కార్యక్రమాలను అధికారులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీకి అనంతపురం ఆర్డీవో, సిబ్బంది మరియు డివిజన్లోని తహసిల్దార్లు 75,000/- రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అలాగే కళ్యాణదుర్గం ఆర్డీవో, సిబ్బంది మరియు డివిజన్లోని తహసిల్దార్లు 70,000/- రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం, : పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ మరియు నియోజకవర్గ కమాండ్ కంట్రోల్ రూమ్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు సంబంధించి అధికారుల వారీగా ఎంతమందికి వ్యక్తిగతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించాము, ఎంతమంది వ్యక్తిగతంగా పరిష్కరించారు అనే దానిపై ఫోటోలతో ఆధారాలు అందజేయాలన్నారు. మండల స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీలను యాక్టివేట్ చేయాలన్నారు. పీజిఆర్ఎస్ సంతృప్తి స్థాయికి సంబంధించిన నివేదిక అందించాలని, పీజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్బ్యాక్ యాప్ ను మానిటర్ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలు మళ్ళీ మళ్ళీ అందిస్తున్నామని అర్జీదారులు చెప్తున్నారని, మండల, డివిజన్ స్థాయిలో అర్జీల పరిష్కారం గట్టిగా చేపట్టాలన్నారు. రిజిస్టర్ శాఖకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని పరిశీలన చేయాలన్నారు. అర్జీదారులు అడిగిన దాని ప్రకారం పరిష్కారం చేయాలని ఆదేశించారు. విఐపి సూచనలు, సీఎం పిటిషన్లు, ఎస్సీ, ఎస్టీ కమిషన్, తదితర అర్జీలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనేది తెలపాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఎలుకల దాడి మీద చర్యలు తప్పవు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**కేఎస్ఎన్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారిస్తామని హామీ**



అనంతపురం, : అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటన మీద విచారణ జరుగుతోందని, ఇందులో బాధ్యులపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతి గృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్ లో 20 మంది వరకు విద్యార్థులు ఉన్నామని తెలిపారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల సడన్ విజిట్స్ ఉంటాయని, ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించామని, 2014 నుంచి 19 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని, గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారని.. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, డిగ్రీ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న షేర్లు.. పెద్ద లాభాలు.. 2024-25లో రిటైల్ ఇన్వెస్టర్లకు జోష్

### 8 శాతం ఎగిసిన బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ
### 6 శాతం పుంజుకున్న మిడ్‌క్యాప్ ఇండెక్స్
### 5 శాతం వృద్ధితో సరిపెట్టుకున్న సెన్సెక్స్



సోమవారం (మార్చి 31)తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో మదుపరులకు చిన్న షేర్లు పెద్ద లాభాలనే పంచిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు పరుగులు పెట్టాయి మరి. రిటైల్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు దిగడంతో చిన్న, మధ్యశ్రేణి స్టాక్స్ విలువ అమాంతం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 3,471.79 పాయింట్లు లేదా 8 శాతం పుంజుకున్నది. మిడ్‌క్యాప్ సూచీ సైతం 2,209 పాయింట్లు లేదా 5.61 శాతం ఎగిసింది. ఇదే సమయంలో బీఎస్ఈ లార్జ్‌క్యాప్ సూచీ సెన్సెక్స్ మాత్రం 5.10 శాతం మేరకే పెరిగింది. గడిచిన ఏడాది కాలంలో 3,763.57 పాయింట్లు అందిపుచ్చుకున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

**ఆఖర్లో ఉత్సాహంగా..**

మార్చి నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. అంతకుముందు వరుసగా 5 నెలల (అక్టోబర్-ఫిబ్రవరి)పాటు సూచీలు పతనమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్చి నెల ఇన్వెస్టర్లు సెల్లింగ్ ప్రెషర్ నుంచి బయ్యింగ్ మోడ్‌లోకి రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను ఎంతగానో పెంచిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ ఒక్క నెలలోనే సెన్సెక్స్ 4,216.82 పాయింట్లు లేదా 5.76 శాతం పెరగడం గమనార్హం. అలాగే స్మాల్‌క్యాప్ 3,555.23 పాయింట్లు లేదా 8.25 శాతం, మిడ్‌క్యాప్ 2,939.10 పాయింట్లు లేదా 7.61 శాతం ఎగబాకాయి. ఫలితంగా అప్పటిదాకా వాటిల్లిన నష్టాలు కనుమరుగైపోయాయి. నిజానికి విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నా.. దేశీయ సంస్థాగత మదుపరుల (డీఐఐ)తోపాటు, రిటైల్ ఇన్వెస్టర్లు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈక్విటీలు ఆకర్షణీయ ప్రదర్శననే కనబర్చగలిగాయి. అయితే మార్చి ద్వితీయార్ధంలో ఎఫ్ఐఐలు కూడా తిరిగి పెట్టుబడులపట్ల ఆసక్తి కనబర్చడం, ఈక్విటీల్లోకి నిధుల వరదను పారించడం కూడా కలిసొచ్చిందని నిపుణులు మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**ఆల్‌టైమ్ హైలో..**

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలన్నీ ఆల్‌టైమ్ హై రికార్డులను నమోదు చేశాయి. లార్జ్‌క్యాప్ ఇండెక్స్ సెన్సెక్స్ నిరుడు సెప్టెంబర్ 27న మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85, 978.25 పాయింట్లను తాకింది. ఇక సెప్టెంబర్ 24న మిడ్‌క్యాప్ సూచీ 49,701. 15 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకున్నది. డిసెంబర్ 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్లను చేరింది. ఇక బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో గత ఏడాది సెప్టెంబర్‌లోనే రూ.478 లక్షల కోట్లకు వెళ్లింది. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రావడం, పరస్పర సుంకాల హెచ్చరికలు చేయడం.. భారత్‌సహా ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. దీంతో తర్వాతి రోజుల్లో పరుగులకు బ్రేక్ పడ్డట్టైంది. కాగా, 2023-24లో బీఎస్ఈ సెన్సెక్స్ 14,659. 83 పాయింట్లు లేదా 24.85 శాతం, మిడ్‌క్యాప్ 15,013.95 పాయింట్లు లేదా 62.38 శాతం, స్మాల్‌క్యాప్ 16,068.99 పాయింట్లు లేదా 59.60 శాతం పెరిగాయి.

# ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి కొత్త రూల్స్.. క్రెడిట్ కార్డుల నుంచి ఇన్‌కం ట్యాక్స్ వరకు మారేవి ఇవే..!




మార్చి నెల నేటితో ముగియనున్నది. రేపటి నుంచి ఏప్రిల్ మాసం మొదలవనున్నాయి. ప్రతి నెలా కొత్తగా రూల్స్ అమలులోకి వస్తుంటాయి. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి సైతం బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్, యూపీఐ రూల్స్, గ్యాస్ ధరల్లో మార్పులు సహా కొన్ని నిబంధనలు మారబోతున్నాయి. దాంతో జనాల జేబుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఏప్రిల్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఒకసారి తెలుసుకుందాం రండి..!

**కొత్త ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కొత్త పన్ను స్లాబ్‌లు, రేటు మార్పులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సవరించిన ఆదాయపు పన్ను నియమాలు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త ఆదాయపు పన్ను నియమాల ప్రకారం.. సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతం పొందే వ్యక్తులు రూ.75వేల ప్రామాణిక మినహాయింపు ప్రయోజనాన్ని పొందుతారు. దాంతో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

**యూపీఐ రూల్స్ సైతం..**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ భద్రతను పెంచడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. చాలాకాలంగా పని చేయని బ్యాంకుల యూపీఐ లావాదేవీలను మూసివేయనున్నారు. యూపీఐకి లింక్ చేయబడిన డియాక్టివేట్ అయిన వాటిని దశలవారీగా తొలగించేందుకు ఎన్‌పీసీఐ బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదేశించింది. యూపీఐకి లింక్ చేసిన మొబైల్ నంబర్ చాలాకాలంగా ఉపయోగించకపోయినట్లయితే ఏప్రిల్ నుంచి నిలిచిపోయే అవకాశం ఉంటుంది.

**క్రెడిట్ కార్డు రూల్స్‌లోనూ మార్పులు..**

ఏప్రిల్ నుంచి క్రెడిట్ కార్డులకు సంబంధించి రూల్స్ సైతం మారనున్నాయి. పలు బ్యాంకులు ఆయా కార్డుల రివార్డ్ పాయింట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ సింప్లిక్లిక్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్ రివార్డు పాయింట్ల రూల్స్ మారాయి. ఎయిర్ ఇండియాతో ఎయిర్‌లైన్ విలీనం తర్వాత యాక్సిస్ బ్యాంక్, విస్తారా క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలను సవరిస్తున్నది. ఇవి కొత్త ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయి.

**ఏకీకృత పెన్షన్ పథకం**

ఆగస్టు 2024లో ప్రభుత్వం ప్రారంభించిన ఏకీకృత పెన్షన్ పథకం పాత పెన్షన్ పథకాన్ని భర్తీ చేస్తుంది. ఇది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది. కొత్త పెన్షన్ పథకానికి సంబంధించిన రూల్స్ మార్పు దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రభావితం చేయనున్నది. దీని కింద కనీసం 25 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగులు గత 12 నెలల సగటు ప్రైమరీ సాలరీలో 50 శాతానికి సమానమైన పెన్షన్ పొందుతారు.

**జీఎస్టీ రూల్స్.. మల్టీ ఫాక్టర్ అథెంటికేషన్**

ఏప్రిల్ ఒకటి నుంచి జీఎస్టీ రూల్స్ సైతం మారనున్నాయి. పన్ను చెల్లింపుదారుల కోసం సేవల పన్ను పోర్టల్‌లో ఇప్పుడు మల్టీ-ఫాక్టర్ అథెంటికేషన్ ఉంటుంది. ఇది పన్ను చెల్లింపుదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ఎంఎఫ్ఏని తీసుకువచ్చింది. 180 రోజుల కంటే ఎక్కువ పాతది కాని ఆధార్ పత్రాలకు మాత్రమే ఈ-వేబిల్లులు రూపొందిస్తారు. దాంతో పాటు, వస్తువులు, సేవల పన్ను నెట్‌వర్క్ వ్యాపారాల కోసం ఈ-ఇన్‌వాయిసింగ్ ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నది. ఏప్రిల్ 1 నుండి రూ.10 కోట్ల కంటే ఎక్కువ.. రూ.100 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారాలు ఇన్‌వాయిస్ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఈ-ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.100 కోట్లు.. అంతకంటే ఎక్కువ ఉన్న వ్యాపారాలకు మాత్రమే వర్తిస్తుంది.

**బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్..**

బ్యాంకులు సైతం మినిమం బ్యాలెన్స్ రూల్‌ని మారుస్తున్నాయి. వాస్తవానికి ఖాతా ఉన్న ప్రాంతాన్ని బట్టి కనీస బ్యాలెన్స్‌ని అమలు చేస్తున్నాయి. ప్రాంతాల్లో అధికంగా బ్యాలెన్స్ కాగా.. సెమీ-అర్బన్ ఈ ప్రాంతాలలో మితమైన కనీస బ్యాలెన్స్ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ కనీస బ్యాలెన్స్ ఉండాలనే నిబంధనలు అమలు కానున్నాయి. కనీస బ్యాలెన్స్ ఖాతాలో ఉంచకపోతే.. జరిమానా చెల్లించే అవకాశం రానున్నది. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్‌తో పాటు పలు బ్యాంకులు ఏప్రిల్ ఒకటి నుంచి కనీస బ్యాలెన్స్ రూల్స్‌లో మార్పులు చేయనున్నాయి.

**గ్యాస్ ధరలు..**

ప్రతి నెలా చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరిస్తుంటాయి. ఈ సారి కూడా ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నది. డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. మార్చిలోనూ పెట్రోలియం కంపెనీలు ధరలను సవరించిన విషయం తెలిసిందే. దాంతో కమర్షియల్ సిలిండర్ ధర స్వల్పంగా పెరిగింది. సిలిండర్‌కు రూ.6 పెరిగింది. ఫిబ్రవరిలోనూ కంపెనీలు రూ.7 వరకు పెంచాయి.

# గోల్డ్ నిఫ్టీ50.. దీర్ఘకాల పెట్టుబడికి ఏది ఉత్తమం?

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవలి ర్యాలీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలకు గొప్ప లాభాలనే అందించింది. ఒక్క వారంలోనే సుమారుగా సెన్సెక్స్ 4.35 శాతం, నిఫ్టీ 4.45 శాతం చొప్పున ఎగిశాయి మరి. అయితే ఇన్వెస్టర్స్ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండికి ప్రత్యామ్నాయంగా స్టాక్ మార్కెట్ పెట్టుబడులను ఎంచుకోవడానికి లేదా పెంచుకోవడానికి ఇది చాలదు. ఎందుకంటే ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా అంటే జనవరి-మార్చిలో అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ రెండూ ఇంచుమించుగా 1 శాతం, 0.60 శాతం చొప్పున పడిపోయాయి. ఇదే సమయంలో బంగారం, వెండి ధరలు దాదాపు 17 శాతం, 15 శాతం మేర పెరిగాయి. ఇంకా లోతుగా చెప్పాలంటే జనవరి 1న సెన్సెక్స్ 78,139.01 పాయింట్ల వద్ద మొదలైంది. ఇప్పుడిది 77,414.92 పాయింట్ల వద్ద ఉన్నది. అలాగే నిఫ్టీ 23,644.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రస్తుతం 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఫలితంగా సెన్సెక్స్ 724.09 పాయింట్లు, నిఫ్టీ 125.45 పాయింట్లు కోల్పోయినైట్టైంది. కానీ బంగారం ధర రూ.78,950 నుంచి రూ.92,150కి ఎగబాకింది. వెండి ధర రూ.89,700 నుంచి రూ.1,03,000లకు చేరింది. దీంతో గోల్డ్, సిల్వర్ రేట్లు గడిచిన 3 నెలల్లో రూ.13,200, రూ.13,300 చొప్పున ఎగిసినైట్టైంది.

**ఇదీ సంగతి..**

పైన చెప్పుకున్న లెక్కలన్నీ స్వల్పకాలిక పెట్టుబడి ఆధారిత గణాంకాలే. కానీ మనం ఇక్కడ చెప్పుకోవాల్సింది దీర్ఘకాలిక పెట్టుబడికి ఏది ఉత్తమం? అన్నదే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపు హెచ్చరికలు.. భారత్‌సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చాయి. దీంతో మెజారిటీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల రక్షణార్థం బంగారం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు స్టాక్ మార్కెట్ సూచీలను దిగువకు, గోల్డ్, సిల్వర్ సూచీలను ఎగువకు పంపాయి. ఇక భారత్ విషయానికొస్తే..




బంగారాన్ని సురక్షిత మదుపు సాధనంగా భావిస్తుంటే, బ్రాడర్ ఈక్విటీ మార్కెట్‌కు, దేశ ఆర్థిక ప్రగతికి నిఫ్టీనే ప్రాతిపదికగా తీసుకుంటారు. కాబట్టి మదుపరుల పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ అనేవి ఇక్కడ కీలకం అని గుర్తుంచుకోవాలి. వాటి ప్రకారం..

**దీర్ఘకాల రాబడులు**

గడిచిన రెండు దశాబ్దాల్లో దేశీయంగా మదుపరులకు బంగారంపై పెట్టుబడులు 8-10 శాతం మేర చక్ర వార్షిక వృద్ధిరేటును అందించాయి. అనిశ్చిత పరిస్థితుల్లోనూ పసిడిపై మదుపు ఆకర్షణీయ ప్రదర్శననే ఇచ్చింది. అయితే దీర్ఘకాలంలో నిఫ్టీలో పెట్టుబడులు 12-15 శాతం వరకు చక్ర వార్షిక వృద్ధిరేటును చూపాయి. దీంతో వృద్ధికే మీ ప్రాధాన్యత అయితే నిఫ్టీ పెట్టుబడులే లాభదాయకం.

**ద్రవ్యోల్బణం సవాళ్లు**

ద్రవ్యోల్బణాన్ని అధిగమించాలంటే బంగారం చక్కని సాధనం. కరెన్సీ విలువ తగ్గితే ఇది పెరుగుతుంది. ఇక స్టాక్ మార్కెట్లు సైతం ద్రవ్యోల్బణాన్ని మించి పరుగులు పెడుతున్నాయి. కంపెనీల లాభాలు, ఆదాయం గణనీయంగా పెరుగుతుండటంతో నిఫ్టీదే పైచేయి.

**ఒడిదుడుకులు**

పుత్తడి ధరల్లో ఒడిదుడుకులు తక్కువే. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాల ప్రభావం పెద్దగా ఉండదు. స్టాక్ మార్కెట్లపై ప్రతీ చిన్నదాని ప్రభావం కనిపిస్తుంది. అయినా త్వరగా కోలుకుంటాయి. స్థిరత్వాన్ని కోరుకునే మదుపరులకు బంగారమే ఉత్తమం. అయితే ఒడిదుడుకులను తట్టుకుని, ఓపిగ్గా ఎదురుచూస్తే నిఫ్టీ లాభం.

**ద్రవ్య లభ్యత**

భౌతిక బంగారాన్ని నగదుగా మార్చుకోవడం కొంత ఇబ్బంది. నాణ్యత, తయారీ ఇతరత్రా ఖర్చులు ఎదురవుతాయి. డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌లకు ఈ సమస్య ఉండదు. స్టాక్ మార్కెట్లలో షేర్ల క్రయవిక్రయాలు సులభం. నగదు లభ్యత వేగంగానే ఉంటుంది. కాబట్టి పసిడి కంటే నిఫ్టీ ఇన్వెస్ట్‌మెంట్స్‌నే త్వరగా క్యాష్ చేసుకోవచ్చు.


**పోర్ట్‌ఫోలియోజి**

బంగారం ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలో రిస్క్‌ను తగ్గిస్తుంది. కానీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో ఉంటాయి. అయితే దీర్ఘకాల పెట్టుబడులకు ఈక్విటీలే సరైనవని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ మాట.

**చివరగా..**

మార్కెట్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులనుబట్టి తమ పోర్ట్‌ఫోలియోల్లో స్థిరత్వాన్ని కోరుకునే భారతీయ మదుపరులకు బంగారంపై పెట్టుబడులే ఉత్తమం. అయితే పోర్ట్‌ఫోలియోల్లో వేగవంతమైన వృద్ధిని కోరుకునే ఇన్వెస్టర్లకు ఈక్విటీలే నయం. అయితే నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. 1300 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం సెన్సెక్స్ 1265.12 పాయింట్లు తగ్గి.. 76149.80 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక నిఫ్టీ 322.65 పాయింట్లు తగ్గి.. 23,196.70 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురు ధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దానికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. శుక్రవారం రూ.4352.82 కోట్ల విలువ షేర్లను విక్రయించారు. ఇక ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావం పడే అవకాశం ఉందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగుతున్నాయి.

# వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!

దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా లో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వోడాఫోన్ ఐడియా (%ఎ×ూ%) ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

# వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు చేపట్టాలి


### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం: జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో విండ్ పవర్ ప్రాజెక్టులు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, కమ్యూనిటీ భవనాలు, 4జి మొబైల్, డిఎల్డిఓ కార్యాలయం, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూబదలాయింపు మరియు భూమి అప్పగింతకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను వెంటనే పంపాలని ఆదేశించారు. విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు తహసిల్దార్లు జాయింట్ తనిఖీ చేసి ల్యాండ్ ఫిజిబులిటీ రిపోర్ట్ వెంటనే అందజేయాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా భూపదలాయింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్-544డి, 150ఏ, 426, తదితర రహదారులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా రహదాలకు సంబంధించి భూసేకరణ పెండింగ్ లేకుండా వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, టెక్నికల్ మేనేజర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల విషయంలో తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులదే కీలక పాత్ర

### వారి భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలుగా పాఠశాలలు ఉన్నాయి
### టాటా సంస్థ సంసిద్ తో కలిసి పని చేయడం శుభ పరిణామం
### టాటా క్లాస్ ఎడ్జ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
### టాటా సంస్థలు విద్యారంగంలోకి రావడం ఆనందంగా ఉందన్న సునీత




అనంతపురం : పిల్లల విషయంలో తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దేశంలో ప్రముఖంగా ఉన్న టాటా సంస్థ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూలుతో భాగస్వామ్యం అయిన సందర్భంగా లోగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెరిటల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ , పాఠశాల సీ.ఈ.ఓ ఇందు సానో, అజ్వాస డైరెక్టర్లు చైతన్య సిద్ధార్థ వాసా, గోవిందు తదితరులు పాల్గొన్నారు. లోగో ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రఖ్యాత టాటా సంస్థ విద్య రంగంలోకి అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ తో కలిసి పని చేయడం శుభ పరిణామం అన్నారు. త్వరలోనే ఈ పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను కూడా ఒకసారి పరిశీలిస్తానని ఆమె తెలిపారు. పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలని ఎమ్మెల్యే సునీత వ్యాఖ్యానించారు. ఇక్కడ విద్యార్థులను క్రమశిక్షణగా చూసుకుంటూ తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులు ఎక్కువ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అయితే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని..



వారి గురించి ప్రతినిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని... విదేశాల్లో చదువుకునేందుకు కూడా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు

# ఉగ్రవాదాన్ని రూపుమాపాలి

**వెలుగుతున్న ప్రతి కొవ్వొత్తి మనం భయపడబోమని చెబుతోంది**

**ఉత్తరాంధ్ర కో కన్వీనర్ స్థానిక ఎంపిటిసి సిక్కులు విక్రమ్**



ఆమదాలవలస నియోజకవర్గం : కాశ్మీర్ లోయ పహల్గం హత్యకాండలో అమరులైన 28మంది హిందూ సోదరులకు సద్గతులు ప్రాప్తించాలని, పాకిస్తాన్ ఉగ్రవాద ఘాతకానికి నిరసన తెలుపుతూ స్థానిక బూర్జ మండలంలో జనసేన ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర కో కన్వీనర్ స్థానిక ఎంపిటిసి సిక్కులు విక్రమ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు తమ సంఘీభావాన్ని తెలిపారు. 'ఉగ్రవాదం మనల్ని విభజించేందుకు ప్రయత్నిస్తోంది. కానీ రాత్రివేళ చేపట్టిన ప్రదర్శన ద్వారా ప్రేమ, శాంతి, మానవత్వంతో ఎంతో దృఢంగా ఉన్నామో సూచిస్తోంది. ఇక్కడ వెలుగుతోన్న ప్రతి కొవ్వొత్తి మనం భయపడబోమని చెబుతోంది. న్యాయం, శాంతి కోసం ఐక్యతను ఇలాగే కొనసాగిస్తాం అని అన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని, దేశ సైన్యం, ప్రధాని నరేంద్ర మోడీ సైతం ధీటుగా ఎదుర్కొంటారు అని భారత పౌరులంతా ఏకమై స్పందించి నిరసన చేపట్టడం హర్షణీయమన్నారు. మతం పేరు చెప్పి, హిందువుల మనోభావాలను దెబ్బ తియ్యటం సరికాదని, ప్రభుత్వం ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ పౌరుల స్పందించిన తీరు అమోఘమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి..



శేరిలింగంపల్లి : కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు.



హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో మనకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.


## రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు...

**కోమిరి కుమారి శెట్టి సాయిబాబా**



శేరిలింగంపల్లి: నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభను విజయవంతం అవ్వడానికి సహకరించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సోషల్ మీడియా వారియర్స్ కు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో ఇంతే చురుకుగా పాల్గొంటారని ఆశిస్తూ అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## గడువు లోపు వెళ్లకపోతే మూడేళ్లు జైలు, 3 లక్షలు జరిమానా..



హైదరాబాద్ డెస్క్: భారత్ లో ఉంటున్న పాకిస్థాన్ పౌరులకు కేంద్ర ప్రభుత్వం మరో బిగ్ షాక్ ఇచ్చింది. డెడ్ లైన్ లోగా పాకిస్తాన్ పౌరులు దేశం వీడకపోతే వారిని జైలుకి పంపిస్తామని కేంద్రం వార్నిం గ్ ఇచ్చింది. అంతేకాదు 3 లక్షల రూపాయలు జరిమానా విధిస్తామంది. ఏప్రిల్ 4న అమల్లోకి వచ్చిన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ యాక్ట్ 2025 ప్రకారం.. గడువు ముగిశాక భారత్ లో ఉన్న పాక్ పౌరులకు మూడేళ్ల జైలు లేదా 3 లక్షలు జరినిమా.. లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ఇక మెడికల్ వీసాల మీద ఉన్న పాకిస్తాన్ పౌరులు ఏప్రిల్ 29వ తేదీలోగా భారత దేశం విడిచి వెళ్లాలి. పాకిస్తాన్ జాతీయులు భారతదేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం డెడ్ లైన్ కూడా విధించింది. ఈ నిబంధనల ను పాటించని వారికి అరెస్ట్, ప్రాసిక్యూషన్, మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.3 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏప్రిల్ 22న జమ్మకశ్మీర్ లోని పహల్గాంలో పాకిస్తాన్‌తో సంబంధం ఉన్న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది మరణించారు. వారిలో ఎక్కువగా పర్యాటకుల

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్ని ప్రమాదం...



నల్గొండ జిల్లా : దామరచర్ల మండలం పీర్లపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఈరోజు తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో బాయిలర్ నుండి ఆయిల్ లీక్ అయింది. అదే సమయంలో కింద జరిగుతున్న వెల్డింగ్ పనుల కారణంగా ఆ ఆయిల్‌కు మంటలు అంటుకున్నాయి. ఆ మంటలు క్రమంగా యూనిట్ మొత్తం విస్తరించాయి. తీవ్రతరమైన మంటలు ఎగసిపడటంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో చర్యలు తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్రమాదం వల్ల 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి తాత్కాలికంగా నిలిచిపోయింది. ట్రయల్ రన్‌కు సిద్ధమవుతున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరగడం గమనార్హం. ఇది మాత్రమే కాకుండా, ఇదివరకే ఫిబ్రవరి 14న కూడా యాదాద్రి పవర్ ప్లాంట్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో యాష్ ప్లాంట్ ఈఎస్‌పీ (ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్) వద్ద వేడి బూడిద పడిపోవడంతో ఆరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రెండో యూనిట్ నుంచి 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈఎస్‌పీ వద్ద యాష్ జామ్ కావడం వల్ల యూనిట్ ట్రిప్ అయ్యి, బాయిలర్ నిలిచిపోయింది. జామ్ అయిన బూడిదను తొలగించే క్రమంలో ఒక్కసారిగా వేడి బూడిద పేలడంతో కార్మికులు గాయపడ్డారు. అప్పటి ఘటనలో గాయపడ్డవారికి వైద్య సహాయం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడం పట్ల కార్మికుల్లో మరియు స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. అధికార యంత్రాంగం మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

# మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి...

**మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

శేరిలింగంపల్లి: : మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, నాయనమ్మ కుంట చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐ జి యూ ఎస్, హెచ్డీఫ్సీ బ్యాంక్ ల వారి సి ఎస్ ర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ, పునరుద్ధరణ పనులను మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, నాయనమ్మ కుంట చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువుల పునర్జీవనంలొ భాగంగా చేపట్టినటువంటి సుందరికరణ,పునరుద్ధరణ పనులను మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులతో కలసి పరిశీలించడం జరిగినదని,మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువుల అభివృద్ధితో దశ దిశ మారడం జరుగునని,ఎన్నో ఏండ్ల సమస్య త్వరలో తిరునని,శాశ్వత పరిష్కారం



దిశగా చెరువుల అభివృద్ధి చేపట్టాలని మురికి కూపంలాంటి చెరువులను స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువులుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని.చెరువుల పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూపదృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని,చెరువుల కట్ట చుట్టూ చెట్లు పెంచి చెరువు చుట్టూ ఉన్న కాలనీల వారికి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువుల కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజీడీ) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్, చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు రామ్,చైతన్య, స్థానిక నాయకులు, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, భార్గవ్, కిషోర్, రవి, నాగిరెడ్డి, రామిరెడ్డి, శ్రీధర్, ఈశ్వర్ నాయుడు,

# అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభుత్వమే

**ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ పటిష్ఠతకు బలంగా కృషి చేయాలి**

**కూటమి ఫైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి**

**తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధులు**

**శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**

ఆమదాలవలస నియోజకవర్గం : 2029 ఎన్నికల్లో మరలా అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభుత్వమే అని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు. విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధులతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.









అనంతరం స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ పరిస్థితులపై , పార్టీ పటిష్ఠత గురించి గోవింద రావు చర్చించగా ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో కోట గోవింద రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సంపద సృష్టి పేరుతో తప్పించుకోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనము అని తెలిపారు. సామాజిక న్యాయాన్ని ఆచరణ లోకి చూపిన పార్టీ ఒక్క వైసిపి పార్టీనే అని కొనియాడారు. హామీలు కేవలం మాటలకు మాత్రమే పరితమం కాకుండా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ప్రజల గడప వద్దకే అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోఅభివృద్ది , ప్రతీ ఇంటా సంక్షేమం వెల్లివిరిశాయన్నారు.అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబుది అవకాశవాద రాజకీయం అని , అధికారం చేపట్టిన నాటి నుండి దోచుకోవడమే కూటమి నేతల పాలన అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని ఎన్నో హామీలను ప్రజలకు అందించారన్నారు.. పది నెలల కూటమి పాలనకు గతంలో వైకాపా పాలనకు మధ్య వృత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని ప్రజల గుండెల్లో వైకాపా స్థానం ఎప్పటికీ సుస్థిరం అని పేర్కొన్నారు. కూటమి అరాచకాలను , దౌర్జన్యాలను , అసమర్థతను , వైఫల్యాలను ప్రతీ ఒక్కరం ప్రజల్లోకి తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు . వైకాపా పార్టీ పుట్టిందే ప్రజల కోసం అనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతీ ఒక్క కార్యకర్తను సిద్ధం చేస్తూ సైన్యం లా కృషి చేద్దామని తెలిపారు. పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి ధ్యేయమని ,అదే దిశగా ముందుకు సాగాలని తెలిపారు.

# భూదాన్ భూముల వ్యవహారంలో రంగంలోకి దిగిన ఈడి...

తెలుగు జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28 : హైదరాబాద్ డెస్క్: తెలంగాణలో భూధాన్ భూముల వివాదం పెద్ద దుమారం రేపుతోంది. తాజాగా, ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. పాతబస్తీలో ఈడీ అధికారులు ఈ ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. భూధాన్ భూములను అక్రమంగా లే అవుట్ చేసి విక్రయించిన కేసులో పలువురు సీనియర్ అధికారులపై ఆరోపణలు రావడంతో ఈడీ సోదాలుకు రంగం సిద్ధమైంది.

### భూధాన్ భూముల అక్రమ విక్రయాలు:

మహేశ్వరం మండలం, నాగారంలోని సర్వే నంబర్‌లో ఉన్న భూధాన్ భూములు లే అవుట్ చేసి, మార్కెట్ విలువకు విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. భూధాన్ భూములు అనగా స్వచ్ఛందంగా లభించిన, లబ్దిదారులకు ఇవ్వాల్సిన భూములు. అయితే, రెవెన్యూ అధికారులు, కొంతమంది ప్రభుత్వాధికారుల సాయంతో నకిలీ పత్రాలు సృష్టించి భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు బదలాయించినట్లు సమాచారం.

### ఈడీ సోదాలు - టార్గెట్ అయిన ఇళ్ల వివరాలు:



ఈ క్రమంలో మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ ఇళ్లపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా కీలకమైన పత్రాలు, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. భూధాన్ భూముల కుంభకోణానికి సంబంధించిన పత్రాలు వెలుగు చూడడం ద్వారా మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉంది.

### హైకోర్టు దృష్టిలో కీలక అంశాలు:

ఈ వ్యవహారం ఇటీవల తెలంగాణ హైకోర్టు దృష్టిలోకి వచ్చింది. భూధాన్ భూముల అక్రమాలను తీవ్రంగా పరిగణించిన హైకోర్టు, ఉన్నతాధికారుల పాత్రపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఇదే నేపథ్యంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈడీ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది.

పిటిషన్‌లో, ఆదాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కుట్రపూరితంగా నకిలీ పత్రాలు సృష్టించారని, ప్రభుత్వ భూములను తమ కుటుంబ సభ్యుల పేర్లకు బదలాయించారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని హైకోర్టు ఆదేశించింది.

### తరువాతి చర్యలు:

ప్రస్తుతం ఈడీ అధికారులు సేకరించిన సమాచారం ఆధారంగా బాధ్యులపై మనీ లాండరింగ్ కేసులు నమోదు చేసే అవకాశముంది. అలాగే, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి, విచారణ చేపట్టే ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఈ కేసు రాష్ట్రంలో ఉన్నతస్థాయి అధికార వ్యవస్థను కుదిపేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఓ తల్లి తన ఇద్దరు పసిపిల్లలతో కలిసి ఆత్మహత్య...

**చివరి క్షణంలో పశ్చాత్తాపానికి లోనై కాపాడేందుకు చేసిన ప్రయత్నం విఫలం.**



తూప్రాన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ శివారులో సోమవారం ఓ మానవతా విషాద సంఘటన చోటు చేసుకుంది. ఆర్థిక సంక్షోభం, కుటుంబ బాధలు మానసికంగా ఎంతో వేదించడంతో ఓ తల్లి తన ఇద్దరు పసిపిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడింది. కానీ చివరి క్షణంలో తన చర్యపై పశ్చాత్తాపానికి లోనై వారిని కాపాడేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. శివ్వంపేట మండలం దంతాన్‌పల్లికి చెందిన వడ్డేపల్లి మమత చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి తన చిన్నమ్మ మైసమ్మ వద్ద పెరిగింది. మాసాయిపేటకు చెందిన స్వామితో మమత వివాహం కాగా, వీరికి పూజ (7), తేజస్విని (5) అనే ఇద్దరు కుమార్తెలు పుట్టారు. అనారోగ్యంతో భర్త స్వామి రెండేళ్ల క్రితం మృతిచెందాడు. భర్త మృతితో మమత ఒంటరి అయిపోయింది. ఆర్థికంగా కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యాయి. పిల్లల పోషణ భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో మమత తీవ్ర మానసిక దుస్థితికి లోనైంది. ఆత్మహత్యే ఒక్కటే మార్గమని భావించిన మవక్ష్మిత సోమవారం ఉదయం తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని ఇస్లాంపూర్ శివారులో ఉన్న హల్దీవాగు వద్దకు వెళ్లింది. అక్కడ నిశ్చలంగా పిల్లలను వాగులో తోసేసింది. ఆ వెంటనే తానూ వాగులో దూకింది. కానీ నీటిలోకి దూకిన వెంటనే తన పిల్లలమీద ప్రేమ, బతుకుదెరువు ఆశ కలగజేసాయి. వెంటనే ఒడ్డుకు చేరి తన చీరను విప్పి పిల్లల వైపు విసిరి రక్షించేందుకు ప్రయత్నించింది. అయితే అప్పటికే పిల్లలు నీటిలో మునిగి పోయారు. ఆమె గట్టిగా కేకలు వేస్తూ స్థానికుల దృష్టికి ఈ ఘటనను తీసుకొచ్చింది. స్థానికుల సమాచారంతో తూప్రాన్ ఎస్సై శివానందం నేతృత్వంలో పోలీసులు హల్దీవాగులో గాలింపు చర్యలు చేపట్టి పూజ, తేజస్వినిల మృతదేహాలను వెలికితీశారు. ఈ సంఘటనపై ఇంకా ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. అయినప్పటికీ, ఇద్దరు చిన్నారులను నీటిలో తోసిన కారణంగా మమతపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఘటన కుటుంబ వ్యవస్థలో మహిళలు ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆర్థిక అసమతుల్యత, మానసిక ఆరోగ్యాన్ని గూర్చిన ఎన్నో ప్రశ్నలకు నిదర్శనం. నిస్సహాయ స్థితిలో తీసుకున్న ఓ తల్లి నిర్ణయం, రెండు పసిపిల్లల అమూల్య ప్రాణాలను బలితీసుకుంది. ఈ ఘటనను సమాజం గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మహిళలకు మానసిక ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వయం సమృద్ధి, సమాజం నుండి మద్దతు అత్యవసరమై ఉన్నాయని ఈ విషాద ఘటన స్పష్టం చేస్తోంది.

## డీసీసీబీ చైర్మన్ గా కోన. తాతరావు

**కోన. తాతరావు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన ఎంపీటీసీ విక్రమ్**



ఆమదాలవలస నియోజకవర్గం: విశాఖపట్నం డీసీసీబీ చైర్మన్ గా నియామకం అయినా కోన. తాతరావు నియమించారు. ఈయన వ్యక్తి గాజువాక నియోజకవర్గం లో దశబ్దం కాలంగా జనసేన పార్టీ కోసం పనిచేస్తున్నవారు. ఈయన నియామకం పట్ల ఉత్తరాంధ్ర కో కన్వీనర్ స్థానిక ఎంపిటిసి సిక్కోలు విక్రం ,పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫుట్ పాటు పై అక్రమదుకాణాలు పట్టించుకోని అధికారులు



శేరిలింగంపల్లి: కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్ల మీద ఫుట్పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారురోడ్డును ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యాపారస్తులు రోడ్ల పక్కన అక్రమంగా ఫుట్ పాత్ కబ్జా చేయడం,ట్రాఫిక్ జాం క్రియేట్ చేయడం, ధూళి, ధూమంతో గాలి కాలుష్యం వంటి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు, వాహనదారులు అంటున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## యం సి పి ఐ (యు) అమరవీరులు అమర జీవుల సంస్మరణ వారోత్సవాలు..





: శేరిలింగంపల్లి: మియాపూర్ టి ఎన్ నగర్ యం సి పి ఐ (యు) అమరవీరులు అమర జీవుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించ డం జరిగింది, అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ(యు) పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి, తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎం సిపిఐ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ ప్రజా ఉద్యమాలలో పాల్గొని వివిధ కారణాల చేత అమరులైన వారిని స్మరించుకుంటూ అమరవీరులు అమరజీవుల వారోత్సవాలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మియాపూర్ టి ఎన్ నగర్ లో ప్రజా పోరాటంలో పాల్గొని ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న క్రమంలో అనారోగ్యం వలన మరణించడం జరిగిందని వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అమరవీరులు అమరజీవుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్మించి సమసమాజ స్థాపన కోసం పాటుపడాలని అప్పుడే అమరవీరులు అమర జీవుల ఆశయాల ను నెరవేర్చిన వాళ్లమవుతామని పార్టీ కార్యకర్తలకు సానుభూతిపరులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోపార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, మియాపూర్ డివిజన్ నాయకులు బి శంకర్, స్థానిక నాయకులు సి క్రిష్ణ మోతె అంజయ్య, బాబూమియా, మహేష్, పాల్గొన్నారు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com